తపస్వి - క్రీడా/సినిమా

తెలుగు దినపత్రిక

(టీ మీడియా అనుబంధం)



భారత స్టార్ పేసర్ భువనేశ్వర్ కుమార్ తన రీ ఎంట్రీపై ఆసక్తికర విషయాలు షేర్ చేసుకున్నాడు. టీ20 ఇండియాకు దూరంగా ఉన్న నాలుగేళ్ల కాలంలో రీ ఎంట్రీ కోసమే ప్రత్యేకంగా దృష్టి పెట్టలేదని అన్నాడు. అయితే తన కమ్‌బ్యాక్‌లో కుటుంబ సభ్యుల సహకారం మాత్రం ఉందని చెప్పాడు. నాలుగేళ్ల తర్వాత న్యూజిలాండ్ టీ20 సిరీస్‌లో తొలి మ్యాచ్‌తో భువీ అంతర్జాతీయ క్రికెట్‌లోకి రీ ఎంట్రీ ఇచ్చాడు. ఈ క్రమంలో బీసీసీఐ చిట్‌చాట్‌లో తన కమ్‌బ్యాక్‌పై పలు విషయాలు షేర్ చేసుకున్నాడు. అలాగే పునరాగమనంలో తన జెర్సీ నెంబర్ మార్చుకోవడంపైనా స్పష్టతనిచ్చాడు.

ముంబయి ఇండియన్స్ హెడ్ కోచ్‌గా పొలార్డ్



ఐదుసార్లు ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) ఛాంపియన్ ముంబయి ఇండియన్స్ కీలక ప్రకటన చేసింది. తమ జట్టు హెడ్ కోచ్‌గా మాజీ క్రికెటర్ కీరన్ పొలార్డ్‌ను నియమించింది. ఈమేరకు అధికారిక ప్రకటన చేసింది. ఫ్రాంచైజీ అదే జట్టుకు బ్యాటింగ్ కోచ్‌గా ఉన్న పొలార్డ్‌కు తాజాగా హెడ్‌కోచ్‌గా ప్రమోషన్ ఇచ్చింది. ముంబయి ఇండియన్స్ ఫ్రాంచైజీతో పొలార్డ్‌కు 16 ఏళ్ల అనుబంధం ఉంది. టి. 2017-2026 మధ్య కాలంలో ఆ జట్టుకు శ్రీలంక మాజీ ప్లేయర్ మహేల జయవర్ధనే హెడ్‌కోచ్‌గా ఉన్నాడు. అతడు రీసెంట్‌గా తన బాధ్యతల నుంచి తప్పుకున్నాడు. దీంతో అతడి స్థానంలో మేనేజ్‌మెంట్ పొలార్డ్‌ను

సెమీఫైనల్‌లో ఓటమి



సిలికాన్ వ్యాలీ ఓపెన్ 2026 టోర్నమెంట్‌లో భారత యువ స్క్వాష్ సంచలనం అనాహత్ సింగ్ పోరాటం ముగిసింది. సెమీఫైనల్‌లో అనాహత్, మలేసియాకు చెందిన శివసంగరి సుబ్రమణియన్ చేతిలో 1-3 తేడాతో ఓడిపోయింది. దీంతో టోర్నమెంట్ నుండి నిష్క్రమించింది. 18 ఏళ్ల అనాహత్, ఈ మ్యాచ్‌లో తొలి సెట్‌ను 11-5 తేడాతో గెలుచుకుంది. అయితే తర్వాతి గేమ్‌లలో సుబ్రమణియనే పుంజుకుంది. ఆటలో జోరు పెంచి 37 నిమిషాల్లోనే 5-11, 11-6, 11-4, 11-7 తేడాతో విజయం సాధించి ఫైనల్‌కు దూసుకెళ్లింది.

ఆదర్శ కుటుంబం ఫ్యామిలీ సినిమానే కాదు



మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్, విక్టరీ వెంకటేష్ కాంబోలో రానున్న **'ఆదర్శ కుటుంబం'** **అక్టోబర్ 30న** రిలీజ్ కానుంది. ఈ పటాచిత్రాలే శుక్రవారం హైదరాబాదులో మల్లారెడ్డి విశ్వ విద్యాలయ పీట్ కాలేజ్‌లో చిత్రబృందం ట్రైలర్‌ను విడుదల చేశారు. అనంతరం హీరో వెంకటేష్ సినిమాపై ఇంట్రస్టింగ్ కామెంట్స్ చేశారు. సుమారు రెండు దశాబ్దాల తర్వాత త్రివిక్రమ్, వెంకీ కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో అడియోస్‌లో పస్టబీవీ భారీ అంచనాలే ఉన్నాయి. దీనికితోడు వెంకటేష్ తాజా వ్యాఖ్యలు వాటికిమరింత బలం చేకూర్చే విధంగా ఉన్నాయి.

సైనికుడిగా గోపీచంద్ పవర్‌ఫుల్ లుక్..



మాచో స్టార్ గోపీచంద్ ప్రస్తుతం **'సింగ'** అనే యాక్షన్ ఎంటర్‌టైనర్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నారు. ఈ చిత్రంతో ప్రముఖ యాక్షన్ కోరియోగ్రాఫర్ వి. వెంకట్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. విజయ్ చిల్లా, శవి దేవిరెడ్డి సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. 'సింగ' సినిమా చిత్రీకరణ శరవేగంగా కొనసాగుతోంది. ఏన్వీటీ సినిమా షూటింగ్ 50 శాతం పూర్తయినట్లు చిత్రబృందం తెల్లడించింది. దీంతో ఈ ప్రాజెక్టుపై సినీ ప్రేక్షకుల్లో ఆసక్తి పెరుగుతోంది.